www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -230 శనివారం 2 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రేవంత్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది



2లో.

వచ్చే జూన్-డిసెంబర్ మధ్యలో సీఎం మార్పు ఖాయం

ఏడుసార్లు వెళ్లినా రేవంత్‌కు.. రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు

మీడియాతో ఇష్టాగోష్టిలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

## భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర



2 లో

- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం: కేటీఆర్
- ఇప్పుడు జరుగుతున్న నష్టం నుంచి తెలంగాణ కోలుకోవడం కష్టమే
- రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం అత్యంత నీచం
- త్వరలో పార్టీ సోషల్ మీడియా బృందంతో సమావేశం
- కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో మార్గదర్శనం చేస్తున్నారు
- పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం
- చట్టవిరుద్ధంగా చేస్తున్న పోలీసులను వదిలిపెట్టబోమని వ్యాఖ్య
- కొత్త సంవత్సరంలో కేసీఆర్ జనంలోకి వస్తారని వెల్లడి

పార్టీ కార్యకర్తల కోరిక మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రకటించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా తన పాదయాత్ర ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యులను లాగడం అత్యంత నీచమన్నారు. తన కుటుంబాన్ని రాజకీయాల్లోకి లాగుతున్న సీఎం రేవంత్, ఆయన వందిమాగధులపై ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని పేర్కొన్నారు. గురువారం సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో 'ఆస్క్ కేటీఆర్'పేరిట నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు ఇచ్చారు. ఆయా అంశాలు కేటీఆర్ మాటల్లోనే..

## ఏం ఉద్ధరించారని పాదయాత్ర

### కెటిఆర్ ప్రకటనపై మండిపడ్డ బండి



కరీంనగర్,:నవంబర్ 1ప్రజావినికిడి:

ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తారంటూ కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని నిలదీసారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించగా...ఈ వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు. బండి సంజయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. **మిగతాది 2లో...**

## తెలుగు రాష్ట్రాల పోలీసులకు 'గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు

పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీసులకు అవార్డులు ప్రకటించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ

దేశ వ్యాప్తంగా 463 మంది పోలీసులకు అవార్డులు

తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు ఎస్పీలతో పాటు పలువురు కానిస్టేబుళ్లకు పురస్కారాలు



న్యూఢిల్లీ, నవంబర్ 1ప్రజావినికిడి:

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాదికి గానూ 'కేంద్రీయ గృహ మంత్రి దక్షతా పదక్' అవార్డులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ప్రత్యేక ఆపరేషన్లు తదితర విభాగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను అందజేస్తుంటారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా 463 మంది పోలీస్ సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. వీరిలో ఏపీ, తెలంగాణ సహా అస్సాం, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, **మిగతాది 2లో...**

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

### ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే



న్యూఢిల్లీనవంబర్ 1ప్రజావినికిడి:

భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. **మిగతాది 2లో...**

## ఎలాంటి అపోహలు సృష్టించవద్దు

- బీసీ కమిషన్ చైర్మన్
- ఏ తప్పుడు సమాచారం ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరిక
- అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని వ్యాఖ్య
- కులగణనలో కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలన్న చైర్మన్



హైదరాబాద్:నవంబర్ 1ప్రజావినికిడి:కులగణన సర్వే సందర్భంగా కులం పేరును తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హెచ్చరించారు. కులగణన సందర్భంగా ఏ రకమైన తప్పుడు సమాచారం ఇచ్చినా... తప్పుడు సమాచారం నమోదు చేసుకున్నా చర్యలు తప్పవన్నారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ... కులగణన చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు.దాదాపు 90 వేల ఎన్యుమరేటర్లు కులగణన ప్రక్రియలో పాల్గొంటున్నట్లు చెప్పారు. దీనిని రాజకీయం చేయవద్దని... ఎలాంటి అపోహలు సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కులగణనతో బీసీలే కాదు... ఎవరు ఎంతమంది ఉన్నారో లెక్క తేలుతుందని వెల్లడించారు. రిజర్వేషన్‌లో తమను వేరే గ్రూప్‌లకు మార్చాలని పలు కులాలు కోరుతున్నాయని, దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కేటీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఏమయ్యాయో దేవుడికే తెలియాలన్నారు.జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నారని చెప్పుకుంటున్నామని, అది నిరూపించడానికి ఈ సర్వే కీలకమన్నారు.



## గాంధీ సరోవర్‌కు కసరత్తు...





### బాపూఘాట్‌ను అద్భుతంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ప్రణాళికలు

హైదరాబాద్:నవంబర్ 1ప్రజావినికిడి:

బాపూఘాట్‌లో గాంధీ సరోవర్‌కు గాంధీ సరోవర్‌గా బాపూఘాట్‌ను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మూసీతీరంలోని బాపూఘాట్‌ను అద్భుతంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోం ది. అందులో భాగంగా బాపూఘాట్ వ ద్ద బ్రిడ్జి కం బ్యారేజీతో పాటు గాంధీ ఐడియాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలోనే దీనికి సంబంధించి నమూనా లు, డిజైన్‌లపై చర్చలు, విస్తృత సంప్రదింపులను ప్రభుత్వం చేపడుతోంది. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన మ హాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే ప్రకటించారు. ఈ ఎత్తైన గాంధీ విగ్రహంతో పాటు అక్కడ ఎడ్యుకేషన్ హ బ్‌గా గాంధీ ఆశ్రమాన్ని నిర్మించాలని భావించిన ప్రభుత్వం, దానికి సంబంధించిన నమూనాలు, డిజైన్‌లపై విస్తృతంగా మేధావులతో సంప్రదింపులు చే స్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సా గర్ నుంచి వచ్చే మూసీ, ఈసా నదుల సంగమ ప్రాంతంలోబాపూఘాట్ ఉం ది. అందుకే ఈ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభు త్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే బాపూఘాట్ ను సోదర, సౌభ్రాతృత్వానికి సంకేతంగా, ప్రపంచశాంతికి చి హ్నంగా అటు అధ్యాత్మికంగా, ఇటు వి ద్యాబోధన కేంద్రంగా రూపొందించాల ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రపంచంలోని అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఘాట్‌ను అధునాతనం గా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ అధికారులకు సూచించారు. గాంధీబోధనలు, ఆయన ఆచరణ, ఆశయాలు ప్రతిబింబించేలా ఐడియాలజీ సెంటర్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ కోర్సులు నిర్వహించే ఎడ్యుకేషన్ హబ్ గా గాంధీ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ యోచిస్తున్నారు. ఆ దిశగా సిఎం రేవంత్ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మూసీ నదీ తీరం సుందరమైన విశాల ప్రాంతం కావటంతో బాపూఘాట్‌లో ఎలాంటి మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి, దీనిని ఏ ఆకృతిలో తయారు చేయాలి, ఎంత ఎత్తుతో తయారు చేయించాలి, డిజైన్లు ఎలా ఉండాలన్నది **మిగతాది 2లో...**

# రేవంత్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది

హైదరాబాద్:నవంబర్ 1(ప్రజావినికిడి:
సీఎం రేవంత్‌రెడ్డికి హనీమూన్ పీరియడ్ ముగిసి కౌంట్‌డౌన్ మొదలైందని... వచ్చే ఏడాది జూన్-డిసెంబర్‌ల మధ్య ఆయన పదవి పోవడం ఖాయమని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌కు ప్రత్యామ్నాయం కోసం కాంగ్రెస్ అధిష్టానం చూస్తోందని..కొత్త సీఎంగా ఎవరిని పెట్టాలనే దానిపై రహస్యంగా ఓ కమిటీ అన్వేషణ సాగిస్తోందన్నారు. సీఎం రేసులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఉన్నారని చెప్పారు. మూసీ ప్రాజెక్ట్ వ్యయం ఒకేసారి రూ.50 వేల కోట్ల నుంచి రూ.లక్షన్నర కోట్లకు పెంచి భారీగా అవినీతికి ప్లాన్ చేశారని, ఏకపక్షంగా సొంత ఎజెండాతో సెలక్షన్, కరప్షన్, బ్లాక్‌మెయిలింగ్ వంటి వాటికి దిగడం దీనికి కారణమని ఆరోపించారు.
మూసీ, హైడ్రా కూల్చివేతలతో పేదల్లో కాంగ్రెస్ అభాసుపాలు కావాల్సి వస్తోందని హైకమాండ్ ఆందోళన చెందుతోందన్నారు. శుక్రవారం మహేశ్వర్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కొందరు సీనియర్ మంత్రులు హైడ్రా, మూసీ, ల్యాండ్ సెటిల్‌మెంట్ల మీద రేవంత్‌పై హైకమాండ్‌కు ఫిర్యాదు చేసినట్టు తమకు సమాచారం



ఉందన్నారు. మూసీ ప్రాజెక్టు వ్యయాన్ని మూడొంతులు పెంచి తన స్వార్థం కోసం కాంగ్రెస్‌ను వాడుకుంటున్నారని, ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారని చెప్పారు. రేవంత్ ఏకపక్ష ధోరణిని కూడా పలువురు నేతలు అంగీకరించడం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కాకుండా రేవంత్‌రెడ్డి తన సొంత ఎజెండాను అమలు చేస్తున్నారనే ఫిర్యాదులు కూడా హైకమాండ్‌కు చేరాయని తెలిపారు.
కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు కూడా సోనియాగాంధీకి ఫిర్యాదు చేశారని, కూల్చివేతలపై నివేదిక సమర్పించారని చెప్పారు. దీనిపై పరిశీలనకు సోనియా సూచనలతో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రంగంలోకి దిగి ఫోన్ చేస్తే రేవంత్ స్పందించలేదన్నారు. ఫోన్ ఎత్తకపోగా హైకమాండ్‌కు తాను స్పందించలేదని రేవంత్‌రెడ్డి పేర్కొనడాన్ని అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు. సీనియర్ మంత్రులు, పార్టీ నేతల ఫిర్యాదులపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా ఉందని తెలుస్తోందన్నారు. రేవంత్ వ్యతిరేకవర్గం ఢిల్లీలో అధిష్టానం వద్ద గట్టిగా లాబీయింగ్ నిర్వహిస్తోందన్నారు.

ఈ కారణంగానే ఇప్పటికే ఏడుసార్లు ఢిల్లీకి వెళ్లినా, రేవంత్‌కు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే కేబినెట్ విస్తరణ వాయిదా వేస్తూ వస్తున్నారన్నారు. మొత్తం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటామంటూ ఫిరాయింపులకు రేవంత్‌రెడ్డి తెరతీశారని తెలిపారు. అయితే ఆ పార్టీ నుంచి వచ్చిన పదిమంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు మళ్లీ కేసీఆర్‌తో టచ్‌లోకి వెళ్లారన్నారు. దీంతో పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశానికి భిన్నంగా ఫిరాయింపులు చేపట్టడంపై హైకమాండ్ ఆగ్రహంతో ఉందని చెప్పారు. ఈ పరిణామాల నుంచి బీఆర్ఎస్ లాభపడుతుందా అనే ప్రశ్నకు లోక్‌సభ ఎన్నికల్లో డకౌట్ అయ్యి ఏం చేయగలుగుతుందని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒక్కటైనా.. బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగానే వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

# భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

హైదరాబాద్:నవంబర్ 1(జర్నలిస్ట్ వార్త):
"తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారింది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం లేదు. సర్కారు వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు కాంగ్రెస్ ప్రారంభించిన రాజకీయ వేధింపులకు భయపడేది లేదు. కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుంచి, ఢిల్లీ కోసమే అన్నట్టుగా తయారైంది. రాష్ట్రం నుంచి పెట్టుబడులు కూడా వెనక్కి మళ్లుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న నష్టం నుంచి తెలంగాణ కోలుకోవడం కష్టమే. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చే పార్టీకి తెలంగాణను ముందుకు తీసుకెళ్లడం అతిపెద్ద సవాల్‌గా మారుతుంది.

**రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం నీచం**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. సుమారు రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురయ్యాను. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు



లాగుతారో అర్థం కాదు. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నీచ రాజకీయ సంస్కృతి అత్యంత హీనదశకు చేరుకుంది. కాంగ్రెస్‌ను ఐదేళ్ల కోసం ప్రజలు ఎన్నుకున్నారు. ఈ సీఎం ఐదేళ్లు పదవిలో ఉంటారా లేదా అనేది చెప్పలేం. కాంగ్రెస్‌లో ఎప్పుడైనా ఎలాంటి పరిణామమైనా జరగొచ్చు.

**ఆ అధికారులను గుర్తుపెట్టుకుంటాం!**

విధులు మరిచి, చట్టవిరుద్ధంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుని.. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ అధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొందరు పోలీసు అధికారులు బిజీగా ఉండటంతో శాంతిభద్రతలు క్షీణించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలసి పనిచేస్తున్నాయి. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ వంటి పార్టీలపై చర్యలకు బలమైన సంస్కరణలు అవసరం.

**కొత్త సంవత్సరంలో జనంలోకి కేసీఆర్..**

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా బాగా యాక్టివ్‌గా మారారు. త్వరలో సోషల్ మీడియా విభాగంతో విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. పార్టీ అధినేత కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో పార్టీకి, నాయకులకు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తున్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుకు సరిపడా సమయం ఇచ్చారు. నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తాం. ప్రతిపక్ష పార్టీగా నూతన నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం వచ్చింది. పార్టీ ఫిరాయింపులు జరిగిన పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఖాయం.."అని కేటీఆర్ పేర్కొన్నారు.

# గాంధీ సరోవర్‌కు కసరత్తు...

(మొదటి పేజి తరువాయి)
బాపూఘాట్‌లో గాంధీ సరోవర్‌కు గాంధీ సరోవర్‌గా బాపూఘాట్‌ను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మూసీతీరంలోని బా పూఘాట్‌ను అద్భుతంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోం ది. అందులో భాగంగా బాపూఘాట్ వ ద్ద బ్రిడ్జి కం బ్యారేజీతో పాటు గాంధీ ఐ డియాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలోనే దీనికి సంబంధించి నమూనా లు, డిజైన్‌లపై చర్చలు, విస్తృత సంప్రదింపులను ప్రభుత్వం చేపడుతోంది. బా పూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన మ హాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే ప్రకటించారు. ఈ ఎత్తైన గాంధీ వి గ్రహంతో పాటు అక్కడ ఎడ్యుకేషన్ హ బ్‌గా గాంధీ ఆశ్రమాన్ని నిర్మించాలని భావించిన ప్రభుత్వం, దానికి సంబంధించిన నమూనాలు, డిజైన్‌లపై విస్తృతంగా మేధావులతో సంప్రదింపులు చే స్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సా గర్ నుంచి వచ్చే మూసీ, ఈసా నదుల సంగమ ప్రాంతంలో
బాపూఘాట్ ఉం ది. అందుకే ఈ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభు త్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే బాపూఘాట్ ను సోదర, సౌభ్రాతృత్వానికి సంకేతంగా, ప్రపంచశాంతికి చి హ్నంగా అటు అధ్యాత్మికంగా, ఇటు వి ద్యాబోధన కేంద్రంగా రూపొందించాల ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రపంచంలోని అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఘాట్‌ను అధునాతనం గా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ అధికారులకు సూ చించారు. గాంధీబోధనలు, ఆయన ఆచరణ, ఆశయాలు ప్రతిబింబించేలా ఐడియాలజీ సెంటర్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ కోర్సులు నిర్వహించే ఎడ్యుకేషన్ హబ్ గా గాంధీ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ యోచిస్తున్నారు. ఆ దిశగా సిఎం రేవంత్ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మూసీ నదీ తీరం సుందరమైన విశాల ప్రాంతం



కావటంతో బాపూఘాట్‌లో ఎలాంటి మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి, దీనిని ఏ ఆకృతిలో తయారు చేయాలి, ఎంత ఎత్తుతో తయారు చేయించాలి, డిజైన్లు ఎలా ఉండాలన్నది
ఆయా రంగాల నిపుణుల సలహాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తోంది.
దేశ, విదేశాల్లో ఎక్కడెక్కడ గాంధీ విగ్రహాలున్నాయి. ఎక్కడెక్కడ గాంధీ ఆశ్రమాలున్నాయి. ఏయే నమూనాలో అవి ఉన్నాయి. వెంటనే వాటి గురించి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా బాపూఘాట్‌లో ఎలాంటి విగ్రహం పెట్టాలి, మూసీనదీ తీరంలో ఎంత ఎత్తున ఆ విగ్రహాన్ని నిర్మించే అవకాశముందన్న సాధ్యాసాధ్యాల గురించి అధికారులు ఆరా తీస్తున్నారు.
పాట్నాలోని గాంధీ మైదాన్‌లో 72 అడుగుల
%ప్రస్తుతం దేశంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాల్లో పాట్నాలోని గాంధీ మైదాన్‌లో ఉన్న గాంధీ విగ్రహం అత్యంత ఎత్తయ్యింది. దీని ఎత్తు 72 అడుగులు కాగా, 2013 సంవత్సరంలో దీనిని ఏర్పాటు చేశారు. దీనిని కాంస్యంతో తయారు చేశారు. ఇద్దరు చిన్నారులతో గాంధీ అప్యాయంగా ఉన్నట్లుగా ఈ విగ్రహాన్ని తయారు చేశారు. ప్రపంచంలో వివిధ దేశాల్లోనూ గాంధీ విగ్రహాలున్నాయి. అమెరికాలోని టెక్సాస్‌లోని ఇర్వింగ్‌లో మహాత్మా గాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద 8 అడుగుల కాంస్య విగ్రహముంది. ఇప్పటివరకు భారత దేశం బయట ఉన్న అతి పెద్ద విగ్రహం ఇదే. గాంధీ దండి మార్చ్‌కు నడుస్తున్న భంగిమలో ఈ విగ్రహముంటుంది. శాంతి, సామరస్యానికి ప్రతీకగా ఇది అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది.
2018లో గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలో ఐక్యతా చిహ్నంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 182 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలో అత్యంత ఎత్తయిన విగ్రహంగా దీనిని నిర్మించారు. ఇప్పుడు హైదరాబాద్‌లో అంతకంటే ఎత్తున గాంధీ విగ్రహం నిర్మించాలా..? పాట్నాలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి మించిన ఎత్తులో దీనిని నిర్మించాలా%ఔ%? కూర్చొని ధ్యాన ముద్రలో ఉన్న భంగిమలో గాంధీ విగ్రహాన్ని తయారు చేయించాలా, లేదా దండి మార్చ్‌కు కదులుతున్నట్లుగా నిలబడి ఉండాలా, మరేదైనా నమూనా ఎంచుకోవాలా అన్న విషయంలో విస్తృతస్థాయిలో చర్చలు, సంప్రదింపులు జరపాలని, అవసరమైతే అన్ని వర్గాల మేధావులు, అన్ని పార్టీల నేతలు, ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలను స్వీకరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.
అసెంబ్లీ ఎదుట 'మైలైఫ్ ఈజ్ మై మెసేజ్' అనే సందేశంతోప్రపంచంలో అందరి మదిలో నిలిచేలా బాపూఘాట్‌లో మహాత్ముడి విగ్రహం ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో అసెంబ్లీ ఎదుట ఉన్న మహాత్మగాంధీ విగ్రహమే ఇప్పటివరకు తెలంగాణలో పెద్దది. ధ్యాన ముద్రలో ఉన్న ఈ గాంధీ విగ్రహం ఎత్తు 22 అడుగులు. 'మైలైఫ్ ఈజ్ మై మెసేజ్' అనే సందేశంతో కాంస్యంతో దీనిని తయారు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1999లో చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు ఈ విగ్రహాన్నిఆవిష్కరించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో బాపూఘాట్ లో ఏర్పాటు చేయబోయే గాంధీ విగ్రహం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆదేశాలతో బాపూఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులను సైతం అధికారులు వేగవంతం చేశారు.

## తెలుగు రాష్ట్రాల పోలీసులకు 'గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు

(మొదటి పేజి తరువాయి)
కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్, చండీగఢ్ తదితర కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు, సీబీఐ, సీఆర్పీఎఫ్, ఎన్ఐఏ, ఎన్సీపీ, ఐటీబీపీ వంటి కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది ఉన్నారు. ఏపీ నుంచి ఇద్దరు ఎస్పీలు, తెలంగాణ నుండి ఒక ఎస్పీతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లకు ఈ అవార్డులు లభించాయి.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

(మొదటి పేజి తరువాయి)
ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## ఏం ఉద్ధరించారని పాదయాత్ర

(మొదటి పేజి తరువాయి)
రైతుభరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. బిజెపి ఈ ప్రకటనపై ఘాటుగానే స్పందిచింది. ర

## 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

### గురుకుల విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు
### గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు
### మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్:నవంబర్ 1(ప్రజావినికిడి: రాష్ట్రంలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి.40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క



మీడియా సమావేశంలో మాట్లాడుతూ%ఔ% ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకోబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు.ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు.డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

## ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం

### ముంబై వాసి సల్మాన్ సలీమ్ అరెస్ట్

హైదరాబాద్:నవంబర్ 1(ప్రజావినికిడి:
సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాగూర్ అలియాస్ సల్మాన్ (30)గా గుర్తించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సదస్సుకు సల్మాన్ హాజరయ్యాడని, ఈ క్రమంలోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఈ సదస్సుకు 151 మంది వచ్చారని, వారికి నిర్వాహకులు హోటల్లో వసతి కల్పించారని పోలీసుల విచారణలో తేలింది.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 14న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళం పగులగొట్టాడు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. గుడిపైకి చేరుకొని పైన ఉన్న విగ్రహాన్ని పగులగొట్టడానికి యత్నించాడు. స్థానికుడు ఒకరు గమనించి ఆగంతకుడిని పట్టుకున్నాడు. ఈలోపు మరికొందరు స్థానికులు చేరుకొని ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. స్థానిక మార్కెట్ పోలీసులకు నిందితుడిని అప్పగించారు. గాయాలపాలైన అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆ తర్వాత విచారణ చేయగా అతను ముంబైకి చెందినవాడని, పేరు సల్మాన్, బీఈ (కంప్యూటర్స్) గ్రాడ్యుయేట్ అని తేలింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 2 నవంబర్ 2024

## ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి..


### ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" కు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎమ్మెల్యేను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రూ.8 వేల కోట్లకు పైగా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో 13లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పిన మాట తప్పారని అయన ఎమ్మెల్యేకు విన్నపించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి వెళ్లామని ఎమ్మెల్యే విద్యార్థి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ అధ్యక్షులు నరేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పై చర్యలు తీసుకోవాలి..

### కాలుష్య నియంత్రణ మండలి కి ఫిర్యాదు చేసిన సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు.. ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్..



ప్రజావినికిడి,(రాజేంద్రనగర్ :మణికొండ), నవంబర్ 01, రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలుష్య నియంత్రణ మండలి కి సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్ ఫిర్యాదు చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ పరిధిలో దాదాపు 15000 మంది జనాభా గల మై హెూమ్ అవతార్,హాల్ మార్క్ విసీనియా గృహ సముదాయాల దగ్గరలో సరియగు అనుమతులు లేకుండా నెలకొల్పిన బిల్డర్ వాసవి అట్లాంటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్ కి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు పర్మిషన్ ఇవ్వగా ప్రస్తుతం ఆర్డిసి కాంక్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులకు వ్యతిరేకంగా చుట్టుపక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెదజల్లుతూ,తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదనీ రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పునరుద్ధరణ ఫలితంగా చిన్న పిల్లలు, వయసు మళ్ళిన వృద్దులు నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, అనారోగ్యాల పాలౌత్తున్నారని,భారీ వాహనాల రాక పోకల దృష్ట్యా ఉన్న రహదారి కాస్తా పూర్తిగా దెబ్బ తిన్నందు వలన ప్రస్తుతం చిన్న పిల్లల పాఠశాల వాహనాలు సైతం తిరుగ లేక పిల్లలు పెద్దలు అందరూ నరక యాతన పడుతున్నారని ముక్త కంఠంతో అరచి యాగి చేసినను పట్టించుకొనే నాథుడు కరువై నాడనీ తెలుసుకొని ఇట్టి సమస్య పరిష్కార నిమిత్తమై కాలుష్య నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) మెంబర్ ని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉప కార్యదర్శి బొమ్ము ఉపేందరనాద్ రెడ్డి, స్థానిక నివాసులు గౌతం కృష్ణ, హాసీం, మణికంఠ కలిసి ఫిర్యాదు చేశారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన చౌదర్ గూడ కాంగ్రెస్ నేతలు..

### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కమ్మదనం వినోద్ గౌడ్..



ప్రజావినికిడి,(శంషాబాద్): రాజేంద్రనగర్ మైలార్దేవ్ పల్లి లో ఆయన నివాసంలో చౌదర్ గూడ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గం చౌదర్ గూడ కాంగ్రెస్ పార్టీ నేతలు తాళ్ళశ్రీనివాస్ గౌడ్,కమ్మదనం వినోద్ గౌడ్,తాళ్ల కృష్ణంరాజు, వినయ్ కుమార్ తదితరులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దీపాల వెలుగు మన జీవితాలను మంచి ఆరోగ్యం,ఆనందం మరియు విజయాలతో నింపేలా వెలుగుల పండుగ ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. దీపావళి పండుగ అందరికీ సంతోషం కలిగించాలి. ఆపదలో ఉన్న వారితో ఆనందాన్ని పంచుకోవడానికి ఇది ఒక సందర్భం అని ఆయన అన్నారు.

## భారీ వర్షంతో తడిసిముద్దయిన హైదరాబాద్ నగరం

ప్రజావినికిడి,హైదరాబాద్ : నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సిటీలోని అనేక కాలనీలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచింది. నిజాంపేట్, మేడ్చల్, ఖైరతాబాద్, మలక్ పేట్, మియాపూర్, కొండాపూర్, మూసాపేట్, మెహెదీపట్నం, కేపీహెచ్ బీ కాలనీ, దుండిగల్, కండ్లకోయ, జూబ్లీహిల్స్, కూకట్ పల్లి, చార్మినార్, మల్లంపేట్, బోయిన్ పల్లి, కృష్ణాపూర్, మణికొండ, హైటెక్ సిటీ, బేగంపేట, గండి మైసమ్మ, లింగపల్లి, మాదాపూర్ ప్రాంతాలు భారీ వర్షంతో తడిసి ముద్దయ్యాయి. లింగపల్లి రైల్వే అండర్ పాస్ వద్ద భారీ నీరు నిలవడంతో, ఆ మార్గంలో ట్రాఫిక్ ను ఆపేశారు. గచ్చిబౌలి-లింగపల్లి రూట్లో వచ్చే వాహనాలను నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా మళ్లించారు. ఓ చోట ఆర్టీసీ బస్సులోకి నీరు ప్రవేశించడం సోషల్ మీడియాలో ఓ వీడియోలో కనిపించింది. హైదరాబాదులో ఇవాళ మధ్యాహ్నం వరకు వాతావరణం వేడిగా ఉండగా... ఆ తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గంట పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడం తెలిసిందే.

# కుల గణన,జన గణన తో ప్రజలకు ఒరిగేదేంటని

## ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.. అధ్యక్షుడు సదానంద రెడ్డి..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్): "సత్యమేవ జయతే"నవ సమాజ స్థాపనే ముఖ్య ధ్యేయం. "తన సంతానాన్ని, సరిగ్గా పెంచలేని తల్లిదండ్రులను నేరస్తులుగాను,తప్పు చేసినట్లుగాను భావిస్తే, ప్రజలను కూడా సరిగ్గా చూడలేని ప్రభుత్వాలు,తప్పు చేసినట్లుగాను,నేరం చేసినట్లుగానూ భావించాలి. ప్రజలందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలి. అందుకోసం ప్రజలకు ప్రభుత్వాలు ఇవ్వవలసినవి,నైతిక విలువలతోకూడిన అత్యున్నత ప్రమాణాల ఉచిత విద్య, అత్యున్నత ప్రమాణాల ఉచిత వైద్యములే తప్ప వేరేవి ఏవియును కావు. అప్పుడే ప్రజలు స్వశక్తితో ఎదుగ గలరు. ఈ రెండు రంగాలను ప్రజలకు అందుబాటులో ఉంచకుండా,ఎన్ని ఉచిత పథకాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చినా, అవన్నియును ప్రజలను ప్రలోభాలకు, భ్రమలకు,మాయకు గురి చేయడమే తప్ప, ఏ వర్గము వారు కూడాను అభివృద్ధి చెందలేరు. అంతే కాక అభివృద్ధి దేవుడెరుగు, ప్రజలందరూ ఈర్ష, అసూయ,ద్వేషం, పగ-ప్రతీకారాలు, వ్యసనాలు లాంటి వాటికి చేరువై శాంతికి, తృప్తికి దూరమై, అంతర్యుద్ధాలకు చేరువగుదురు. కావున ఈ ప్రభుత్వాలు ఆలోచించాలి. ఇక వీటి తరువాత ముఖ్యమైనవి ఉపాధి అవకాశాలు,వనరులు మరియు ఉద్యోగ భద్రతలే అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాడు.

గడచిన 77 సంవత్సరాల నుంచి కుల రిజర్వేషన్లని, మత రిజర్వేషన్లని, ప్రజల మధ్య వైశమ్యాలను, ద్వేషాలను, రెచ్చగొడుతూ, ప్రలోభాలకు, భ్రమలకు,మాయకు గురి చేస్తూ,ప్రజలను పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ, జైళ్ళ చుట్టూ తిరిగేలా కుల నాయకులు,మత నాయకులు,రాజకీయ నాయకులు,పాలకులు, అధికారులు ఒక్కటై హెూదా కోసం,పెత్తనం కోసం,అధికార దాహంతో,ఆధిపత్యం కోసం స్వార్థంతో, మోసపూరితంగా, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారే తప్ప, ప్రజలకు మంచి చేయాలని, ప్రజలకు మంచి జరగాలనీ,ఏ ఒక్కరు ఆలోచించకపోవడం, శోచనీయమే కాక, అత్యంత దుర్మార్గమైన చర్యగానే, "పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ" భావిస్తున్నది. కావున ఇకనుంచయినా రాజకీయ నాయకులు, అధికారులు,పాలకులునాయకులు,కుల పెద్దలు,మత పెద్దలు ఇలా ఉన్న వారందరూ, ప్రజలకు మంచి జరగాలనీ ప్రజల క్షేమం,సంక్షేమం కోసం పాటు పడాలని, ప్రజలందరూ



మానవత్వం,మానవ విలువలు,మానవ సంబంధాలతో సమైక్యంగా,సఖ్యతతో ఒక కుటుంబంగా, జీవించేందుకుకావలసిన విధివిధానాలను రూపొందించి, ప్రజలందరూ ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదిగేందుకు కావలసిన మౌలిక వసతులను కల్పిస్తూ,ప్రజల క్షేమం, సంక్షేమం,శ్రేయస్సు కోసం అలాగే ప్రజల అభివృద్ధి కోసం ఏవైతే అవసరమో,వాటిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజల తరుపున పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి గారు మీడియా ముఖంగా చెప్పడం జరిగింది.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మణికొండ కౌన్సిలర్స్..



ప్రజావినికిడి,(శంషాబాద్):నవంబర్ 1,రాజేంద్రనగర్ మైలార్దేవ్ పల్లి లో ఆయన నివాసంలో మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కె.రామకృష్ణ రెడ్డి, బుదోళ్ల కావ్య శ్రీరాములు,శైలజ, యాలాల లావణ్య, జ్యోతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువాతో సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్డీవో సరితను కలుసుకున్న టీఎన్జీవో నేతలు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరితని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ తాలూకా టీఎన్జీవో నేతలు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ సింగ్,తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తాలూకా ప్రచార కార్యదర్శి శ్రీహరి,షాద్ నగర్ ఎలక్షన్ రెడ్డి బాలవర్ధన్,ఆర్డిఓ ఆఫీస్ సూపరింటెండెంట్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపశులను పూజించే గొప్ప పండగ- సదర్ పండుగ...

### కోకాపేట్ సదర్ సమ్మేళనలో పాల్గొన్న కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి.. రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నాయకులు అంజన్.. డివిజన్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ రాజేష్..





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 1,** రాజేంద్రనగర్ నియోజకవర్గం కోకాపేట్ లో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాడిపశులను పూజించే గొప్ప సాంస్కృతి మన భారతదేశంలో ఉందని ఈ యొక్క గొప్ప సాంస్కృతిలో భాగంగా యాదవ సోదరులు దున్న రాజులకు పూజలు చేయడం ఈ పండుగ వాతావరణం లో దున్న రాజులను కొలవడం ఆటపాటలతో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం కనులు పండుగ ఉందని తెలియజేయడం జరిగింది. తనను ఒక కుటుంబ సభ్యునిగా భావించి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు యాదవ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోకాపేట్ యాదవ్ కమిటీ సభ్యులు యువకులు పాల్గొనడం జరిగింది.

## సదర్ సమ్మేళన కార్యక్రమం లో పాల్గొన్నకార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట): శుక్రవారం రోజు దీపావళి పండగ సందర్భంగా కొత్తాపేట డివిజన్ లో యాదవ సోదరులు సదర్ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం కొత్తపేట యాదవ సోదరులందరికీ దీపావళి అలాగే సదర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు..



ప్రజావినికిడి, (శంషాబాద్): రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కుదీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన వినోద్ గౌడ్

# తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారిన అఘోరి ఇష్యూ..

ప్రజావినికిడి,(మంచిర్యాల):గత కొన్ని రోజులుగా తెలంగాణలో అఘోరి అలియాస్ శ్రీనివాస్ విషయం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఇప్పుడు అఘోరి వీడియోలు వైరల్ అవుతున్నాయి.దీంతో అఘోరి ఇంటి దగ్గర హైటెన్షన్ నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలం కుశ్నపల్లిలో అఘోరి అలియాస్ శ్రీనివాస్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు.సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఆత్మార్పణం చేసుకుంటాననిఅఘోరి ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కుటుంబ సభ్యుల సంరక్షణలో ఉంచి పోలీసులు రెండంచెల బందోబస్తు నిర్వహిస్తున్నారు. అఘోరిని చూడటానికి పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.

**ఎమ్మెల్యే గడ్డం వినోద్ కలిసిన అఘోరి తల్లిదండ్రులు**

బయట వ్యక్తులను గ్రామంలోకి పోలీసులు అనుమతించడం లేదు. బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను అఘోరి అలియాస్ శ్రీనివాస్ తల్లిదండ్రులు కలిశారు.కొన్ని మీడియా సంస్థల వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.తమ ఇంటి వైపు మీడియా రాకుండా చూడాలని ఎమ్మెల్యేను



కుటుంబ సభ్యులు కోరారు. అఘోరి ఆత్మార్పణం చేసుకోకుండా చూడాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అఘోరికి అవసరమైన భద్రత కలిపించాలని పోలీసులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశించారు.

**ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం..**

కాగా.. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాగూర్ అలియాస్ సల్మాన్ (30)గా గుర్తించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు.మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో హైదరాబాద్ సదస్సుకు సల్మాన్ హాజరయ్యాడని,ఈ క్రమంలోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ సదస్సుకు 151 మంది వచ్చారని, వారికి నిర్వాహకులు హోటల్లో వసతి కల్పించారని పోలీసుల విచారణలో తేలింది.

**పోలీసుల అదుపులో నిందితులు.**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.గత నెల 14న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళం పగులగొట్టాడు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. గుడిపైకి చేరుకొని పైన ఉన్న విగ్రహాన్ని పగులగొట్టడానికి యత్నించాడు. స్థానికుడు ఒకరు గమనించి ఆగంతకుడిని పట్టుకున్నాడు. ఈలోపు మరికొందరు స్థానికులు చేరుకొని ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. స్థానిక మార్కెట్ పోలీసులకు నిందితుడిని అప్పగించారు. గాయాలపాలైన అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆ తర్వాత విచారణ చేయగా అతను ముంబైకి చెందినవాడని,పేరు సల్మాన్,బీఈ (కంప్యూటర్స్) గ్రాడ్యుయేట్ అని తేలింది.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ.7 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్స్ స్వాధీనం..**

**7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్న**

**ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఎ అధికారులు..**

**13 ప్యాకెట్లలో గంజాయికి సంబంధించిన హైడ్రోపోనిక్ డ్రగ్స్**

**డ్రగ్స్ స్లగ్మింగ్ చేస్తోన్న ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద అరెస్ట్..**



**ప్రజావినికిడి, ( శంషాబాద్):నవంబర్ 01,** శంషాబాద్ ఎయిర్ పోర్టులో సుమారు రూ.7 కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో భారీగా డ్రగ్స్ ను ఎయిర్పోర్ట్ అధికారులు పట్టుకున్నారు. . దాదాపు రూ.7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను డీఆర్ఎ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. దీపావళి పండుగ (అక్టోబర్ 31) రోజు బ్యాంకాక్ నుండి డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతోందని ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఎ అధికారులకు సమాచారంఅందించారు.ఇంజలిజెన్స్ సూచన మేరకు అప్రమత్తమైన డీఆర్ఎ అధికారులు ఎయిర్ పోర్టులో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలోనే బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో వారిని అడ్డుకుని అధికారులు సోదాలు చేశారు. వారి చెక్-ఇన్ లగేజీని తనిఖీ చేయగా..13 ప్యాకెట్లలో గంజాయికి సంబంధించిన హైడ్రోపోనిక్ డ్రగ్స్ ను గుర్తించారు. నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్ స్లగ్మింగ్ చేస్తోన్న ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

# బండ్లగూడ లో గుట్టు చప్పుడు కాకుండా యాష్ ఆయిల్ విక్రమిస్తున్న లేడీ..

## రాజేంద్రనగర్ బండ్లగూడ లో రెండు చోట్ల హాష్ ఆయిల్ స్వాధీనం..

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): అక్టోబర్ 1:** రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ లో గుట్టు చప్పుడు కాకుండా యాష్ ఆయిల్ విక్రమిస్తున్న లేడీ నుండి రెండు చోట్ల హాష్ ఆయిల్ ని స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో హాష్ ఆయిల్ ను పట్టుకున్నారు. బండ్లగూడలో 300 ఎం.ఎల్. హాష్ ఆయిల్ టీఎస్ఎన్ఏబీ అధికారులు సీజ్ చేశారు. ఓకిలేడి లేడి.. గుట్టు చప్పుడు కాకుండా హాష్ ఆయిల్ విక్రయిస్తుందనే సమాచారం మేరకు బండ్లగూడలో రహీమ్ ఉన్నీసా ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు.చిన్న చిన్న బాటిల్స్ లో హాష్ ఆయిల్ ను గుర్తించారు పోలీసులు.విక్రయానికి రెడీగా ఉన్న హాష్ ఆయిల్ ను సీజ్ చేశారు.ఆ లేడీ కిలాడిని కూడా అరెస్ట్ చేశారు పోలీసులు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారం రోజుల కిందట లేడి కిలాడి కొడుకు ను హాష్ ఆయిల్ విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఎస్వోటీ పోలీసులు. భారీగా హాష్ ఆయిల్ ను స్వాధీనం చేసుకొని అతన్ని జైలుకు తరలించారు. ఇవాళ అతని తల్లిని పట్టుకున్నారు. మరోవైపు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సామ్రాట్ హెూటల్ వద్ద హాష్ ఆయిల్ విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. మూడు లీటర్ల హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకొని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.



# కొత్తగా బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డికి టీటీడీ పాలకమండలిలో చోటు



తిరుమల,నవంబర్ 1ప్రజావినికిడి: ఇటీవలే ఏపీ ప్రభుత్వం 24 మందితో టీటీడీ నూతన పాలకమండలిని ప్రకటించింది. చైర్మన్ గా టీవీ5 అధినేత బీఆర్ నాయుడును నియమించింది. టీటీడీ చైర్మన్, సభ్యుల పూర్తి జాబితాను నేడు విడుదల చేశారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా టీటీడీ బోర్డులో బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డికి చోటు కల్పించారు. తాజాగా, మరో నలుగురిని ఎక్స్ అఫిషియో మెంబర్లుగా నియమించారు. ఎక్స్ అఫిషియో మెంబర్లుగా రెవెన్యూ శాఖ కార్యదర్శి, విజయవాడ పరిధి దేవాదాయ శాఖ కమిషనర్, తుడా చైర్మన్, టీటీడీ ఈవో వ్యవహరిస్తారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు

## రూ. 7 కోట్లతో బోడుప్పల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం..

మేడిపల్లి,నవంబర్ 1ప్రజావినికిడి: బీఆర్ఎస్ మాదిరి తమది మాటల ప్రభుత్వం కాదని..చెప్పింది చేసి చూపించే చేవ, చిత్తశుద్ధి కలిగిన చేతల ప్రభుత్వమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో రూ. సుమారు 7 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌త్న కలిసి శంఖుస్థానలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టిన పది నెలల్లోనే హామీ ఇచ్చిన విధ్నంగా ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 2 వందల యూనిట్ల వరకు జీరో బిల్‌తో కరెంట్ సరఫరా, వంట గ్యాస్ సిలిండర్ రూ. 500లకే అందిస్తూ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే వేలాది ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపామని తెలిపారు. మెరుగైన ప్రజాపాలనతో ప్రజలకు అవసరమైన ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేస్తూ మహా నగరాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలతో ముందడుగేస్తోందన్నారు.



పర్యావరణ హితం, కాలుష్యానికి కళ్లెం వేసేందుకు మురికి కూపంగా మారిన మూసీ నదికి పునరుజ్జీవం కల్పించే మహత్కర్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి భుజాలకెత్తుకున్నారని, దీంతో హైదరాబాద్ మహా నగరం ఆహ్లాదకర పరిసరాలతో ప్రకృతి పారవశ్యంతో పరవశిస్తుందని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయం కల్పించేందుకు ఇప్పటికే పలువురికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వడంతో పాటు ఉపాధికి మార్గాలు సైతం చూపుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు చేసేదంతా అనవసర రాద్ధాంతమని, గతంలో వారు చేసిన దానినే తాము అమలుపరుస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జనాభా దామాషా పద్ధతిలో విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో బడుగు, బలహీన వర్గాలకు అందాల్సిన వాటా కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, దీని కోసం కుల గణనకు శ్రీకారం చుట్టబోతున్నామని స్పష్టం చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంచార్జీ మంత్రిగా తన హయాంలో జిల్లాకు రూ. వంద కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే బోడుప్పల్ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు రూ. ఏడు కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. బోడుప్పల్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, అయితే తాము ప్రణాళికాబద్ధంగా అన్ని పట్టణాల అభివృద్ధి, పురోగతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

**వక్ఫ్ సమస్యపై దృష్టి సారిస్తాం..**

బోడుప్పల్‌లో వక్ఫ్ సమస్యకు పరిష్కారం చూపేందుకు, దళితుల భూములను అభివృద్ధి చేసేందుకు న్యాయపరమైన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. నగరంలో వందలాది ఎకరాల్లో వేలాది కుటుంబాలు వక్ఫ్ సమస్యతో ఆందోళన చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, నాయకుడు రాపోలు రాములు తదితరులు ప్రస్తావించిన తరుణంలో మంత్రి స్పందిస్తూ న్యాయపరమైన అంశాలపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట నగరాలకు వరద ముంపు తప్పించేందుకు ఉద్దేశించిన ఎస్ఎన్‌డీపీ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతం, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ శరత్‌చంద్రా రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అక్టోబరులో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు... రూ.1.87 లక్షల కోట్లుగా నమోదు




హైదరాబాద్:నవంబర్ 1ప్రజావినికిడి: అక్టోబరు-2024 జీఎస్టీ వసూళ్లు రూ.1.87 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే 8.9 శాతం, సెప్టెంబర్ నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదైంది. గత ఏడాది అక్టోబరు నెలలో రూ.1.72 లక్షల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. రూ.1,87,346 కోట్ల జీఎస్టీ వసూళ్లలో రూ.33,821 కోట్లు సీజీఎస్టీ కాగా, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలయ్యాయి. సెస్‌ల రూపంలో మరో రూ.12,550 కోట్లు వచ్చాయి. జీఎస్టీ వసూళ్లలో పెరుగుదల మెరుగైన ఆర్థిక కార్యకలాపాలు, పన్ను వసూలు సామర్థ్యాన్ని సూచిస్తుంది.దేశీయ లావాదేవీలు 10.6 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దిగుమతులపై విధించిన పన్నులు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లుగా నమోదయ్యాయి. 2024 క్యాలెండర్ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం జీఎస్టీ వసూళ్లు రూ.12.74 లక్షల కోట్లు. 2023లో ఇదే కాలంలో నమోదైన రూ.11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఈ ఏడాది 9.4 శాతం వృద్ధి నమోదైంది.

# జన్వాడ ఫాంహౌస్ కేసు : ముగిసిన రాజ్ పాకాల విచారణ



నవంబర్ 1ప్రజావినికిడి: జన్వాడ ఫాంహౌస్ కేసులో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను ఎక్సైజ్ పోలీసులు నేడు మూడు గంటల పాటు ప్రశ్నించారు. ఆయనపై విచారణ ముగిసింది. ఇవాళ రాజ్ పాకాల రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ సమక్షంలో విచారించారు. అక్రమ మద్యం వినియోగం కేసులో ఏ2గా ఉన్న రాజ్ పాకాలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశ్నించారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న నాగేశ్వర్ రెడ్డిని సాయంత్రం 5 గంటల నుంచి ప్రశ్నించారు.

విచారణ సందర్భంగా ఇద్దరినీ పోలీసులు పలు ప్రశ్నలు అడిగారు. మద్యం ఎక్కడ కొనుగోలు చేశారు? ఫాంహౌస్ కు ఎలా తీసుకువచ్చారు? ఎక్కడెక్కడికి మద్యం సరఫరా చేశారు? అనే అంశాలపై ప్రశ్నించారు. విచారణ అనంతరం ఎక్సైజ్ పీఎస్ నుంచి వెలుపలికి వచ్చిన రాజ్ పాకాల... మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ కూటమి



**ముంబై :** నామినేషన్ల పర్వం దాదాపు కొలిక్కి రావడంతో మహారాష్ట్ర ఎన్నికల పోరు మేజికల్ టర్న్ తీసుకోబోతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రెండు ప్రధాన కూటములకూ డూఆర్‌డై సిట్యువేషన్ ఇది. ఈసారి కౌన్ బనేగా మహారాష్ట్ర సీఎం.. అనే చర్చ ఒకటైతే, తెలంగాణలో సూపర్‌హిట్ కొట్టిన రాహుల్‌గాంధీ గ్యారంటీ కార్డ్ మహారాష్ట్రలో వర్కవుటౌతుందా అనేది మరో సస్పెన్స్..! గ్యారంటీ కార్డుపై శత్రు కూటమి ఇప్పటికే సీరియస్‌గా సెటైర్లందుకుంది..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల సెంటిమెంట్‌ను మహారాష్ట్రలో కూడా ప్రయోగించబోతోందన్న వార్తలు అక్కడి పాలిటిక్స్‌లో వేడి పుట్టించేశాయి. బీజేపీ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో అడ్డం తిరిగిన గ్యారంటీ కార్డు, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో వ్యతిరేకత కూడగట్టిన గ్యారంటీ కార్డు.. మహారాష్ట్రలో ఎలా పని చేస్తుందని, కాంగ్రెస్ ఎక్స్‌పరిమెంట్‌పై సెటైరేశారు ఫడ్నవీస్.అటు.. ఈసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఛాన్స్ ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. మహా యుతి కూటమి గెలుపు ఖాయమని, బీజేపీ నేతకే సీఎం సీటు దక్కుతుందని ఓటొ అధినేత రాజ్‌థాకరే చేసిన కామెంట్లు కాక రేపుతున్నాయి. మహా యుతి కూటమికి మేజిక్ ఫిగర్ రాదని, బయట నుంచి తాము మద్దతిస్తామని కూడా చెప్పారు రాజ్‌థాకరే. ప్రస్తుతానికి రెండు కూటములకూ దూరంగా ఉంది రాజ్‌థాకరే పార్టీ. ఆయన వ్యాఖ్యలు మాత్రం రెండు కూటముల్లోనూ అంతర్గతంగా కలకలం రేపాయి. ముఖ్యంగా శివసేన-షిండే వర్గం తాజా పరిణామాల్ని సీరియస్‌గా గమనిస్తోంది.మహారాష్ట్రలో నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి తేదీ నవంబర్ 4. ఆలోగా రెబల్ అభ్యర్థుల్ని దారికి తెచ్చుకుని, నామినేషన్లను వెనక్కు తీసుకునేలా మంతనాలు షురూ చేశాయి పార్టీలన్నీ. అటు.. ఎమ్‌వీఏ కూటమి 11 స్థానాల్లో.. మహా యుతి కూటమి 4 చోట్ల ఇప్పటికీ అభ్యర్థుల్ని ప్రకటించనే లేదు.మహా యుతి కూటమి తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్ లాంటి స్టార్ క్యాంపెయినర్ల ప్రచార షెడ్యూల్ ఖరారు చేసుకుంటున్నారు. మహా వికాస్ అఘాడీ తరఫున ప్రచారం కోసం రాహుల్‌గాంధీ సుడిగాలి పర్యటన చేపడతారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టోను నవంబర్ 6న ముంబైలో విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తోపాటు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే హాజరుకానున్నారు.288 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా, మూడు రోజుల తర్వాత ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల కమిషన్‌కు 7,995 మంది అభ్యర్థులు 10,905 నామినేషన్లు దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. మరో వారం రోజుల్లో మహాగల్లీల్లో లౌడ్‌స్పీకర్లు మోతెక్కిపోవడం మాత్రం గ్యారంటీ..!

# కొత్త పుంతలు తొక్కుతున్నపారిశ్రామిక రంగం

**ముంబై :** దేశంలోని పారిశ్రామిక రంగం నుండి ఆర్థిక వ్యవస్థకు గొప్ప వార్త అందింది. దేశ పారిశ్రామికోత్పత్తికి వెన్నెముకగా ఉన్న కోర్ సెక్టార్ ఆగస్టులో షాక్ నుంచి కోలుకుంది. సెప్టెంబర్‌లో 8 ప్రధాన రంగాల ఉత్పత్తి ఏడాది ప్రాతిపదికన 2% పెరిగింది. ఆగస్టులో 1.8 శాతం క్షీణత నమోదైంది. ఆగస్టులో తగ్గుదల భారత పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థపై అనేక సందేహాలకు దారితీసింది. దాదాపు 41 నెలల తర్వాత తొలిసారి తగ్గింది. ఆగస్టు నెలతో పోల్చితే ప్రధాన రంగాల ఉత్పత్తి 2 శాతం పెరిగిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తులు, బొగ్గు, ఎరువులు, విద్యుత్, ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2024లో సానుకూల వృద్ధిని నమోదు చేసిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ (ఐసిఐ)ని విడుదల చేసింది. ఇందులో సెప్టెంబర్‌లో దేశంలోని 8 ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి గణాంకాలను పంచుకున్నారు. ఈ గణాంకాల ప్రకారం సెప్టెంబర్‌లో కోర్ సెక్టార్ 2% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా రిఫైనరీ, సిమెంట్ రంగాల ఉత్పత్తిలో అత్యధిక వృద్ధి నమోదైంది. ఈ 8 పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో 40.27% ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ రంగం పనితీరు దేశ పారిశ్రామిక కార్యకలాపాలకు ఆర్థిక ఆరోగ్యానికి బేరోమీటర్‌గా పనిచేస్తుంది.ఇండెక్స్‌లో 2.63 శాతం వెయిటేజీని కలిగి ఉన్న ఎరువుల ఉత్పత్తి, గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.9 శాతం పెరిగింది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు దాని సంచిత సూచిక మునుపటి సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1.7 శాతం పెరిగింది. సెప్టెంబరు 2024లో స్టీల్ ఉత్పత్తి 1.5 శాతం పెరిగింది. సిమెంట్ రంగానికి సంబంధించి, ఉత్పత్తి 7.1 శాతం పెరిగింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్ మరియు విద్యుత్ ప్రధాన రంగాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.2 శాతంగా ఉంది. ఎఅఎ ఎనిమిది ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి సంయుక్త , వ్యక్తిగత పనితీరును కొలుస్తుంది. సిమెంట్, బొగ్గు, ముడి చమురు, విద్యుత్, ఎరువులు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు మరియు ఉక్కు. ఎనిమిది ప్రధాన పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో చేర్చబడిన వస్తువుల బరువులో 40.27 శాతం కలిగి ఉంటాయి. మొత్తం పారిశ్రామిక వృద్ధిని కొలిచే పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపి)కి ఎనిమిది ప్రధాన రంగాలు 40.27 శాతం సహకారం అందిస్తున్నాయి.

**ప్రథమార్థంలో 4.2 శాతం వృద్ధి**

మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, జూన్ 2024లో ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ తుది వృద్ధి రేటు 5.0 శాతంగా ఉంది. ఇది కాకుండా, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత వృద్ధి రేటు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 4.2 శాతం ఎక్కువ.

**బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరుగుదల**

2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి త్రైమాసికంలో గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే క్యుములేటివ్ ఇండెక్స్ 5.9 శాతం పెరిగింది. 8 కోర్ ఇండెక్స్‌లో బొగ్గు ఉత్పత్తి బరువు 10.33 శాతం.

**ముడి చమురు ఉత్పత్తి తగ్గుదల**

సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఉత్పత్తిలో 3.9 శాతం క్షీణత ఉంది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత ఇండెక్స్ మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2.1 శాతం క్షీణించింది. ఐసీఐలో ముడి చమురు ఉత్పత్తి బరువు 8.98 శాతం.

**సహజ వాయువు తగ్గింపు**

సహజవాయువు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.3 శాతం తగ్గింది. అయితే, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2.0 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 6.88 శాతం.

**పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు**

పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 5.8 శాతం పెరిగింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్య కాలంలో దీని సంచిత ఇండెక్స్ కూడా 2.3 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 28.04 శాతం.

ఎరువుల ఉత్పత్తిలో పెరుగుదల

సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఎరువుల ఉత్పత్తి 1.9 శాతం పెరిగింది. దీనితో పాటు, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.7 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 2.63 శాతం.

ఉక్కు ఉత్పత్తి

ఎఅఎలో 17.92 శాతం బరువు కలిగిన ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 1.5 శాతం పెరిగింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 6.1 శాతం పెరిగింది.

అగ్రగామిగా సిమెంట్ రంగం

సిమెంట్ రంగం ఎఅఎలో అగ్రగామిగా నిరూపించబడింది. 5.37 శాతం బరువు కలిగిన ఈ రంగం సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 7.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.6 శాతం పెరిగింది.

విద్యుత్ ఉత్పత్తి

ఇండెక్స్‌లో 19.85 శాతం వెయిటేజీని కలిగి ఉన్న విద్యుత్ రంగం ఉత్పత్తి సెప్టెంబర్, 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 0.5 శాతం తగ్గింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.9 శాతం క్షీణించింది.

# తిరుమల ప్రక్షాళన అంత ఈజీయేనా



**తిరుమల :** తిరుమల తిరుపతి పాలక మండలి ఏర్పాటు ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 24 మందితో ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సగం మంది సొంత రాష్ట్రానికి చెందిన వారైతే మిగతా సగం ఇతర రాష్ట్రాల సభ్యులతో టీటీడీ పాలక మండలి ఏర్పాటైంది. ఎంతోమంది ఆశావాహులు మరెంతో మంది ప్రముఖులు టీటీడీ బోర్డు కు పోటీ పడ్డా ఎట్టకేలకు బీఆర్ నాయుడు చైర్మన్‌గా కూటమి సర్కార్ తిరుమల పాలక మండలిని నియమించింది. ఎన్నో సవాళ్లు మరెన్నో సమస్యలను చాలెంజ్‌గా టీటీడీ కొత్త పాలక మండలి ఏర్పాటు కాబోతోంది..!తిరుమల తిరుపతి దేవస్థానం. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టాప్ ప్రియారిటీగా ఉన్న టీటీడీలో పాలన అత్యంత పారదర్శకంగా ఉండాలన్నదే లక్ష్యం. ఈ మేరకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే తిరుమలలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు ఇప్పుడు టీటీడీకి నియమించిన కొత్త పాలకమండలి ఏ రకమైన సవాళ్లను, సమస్యలను ఎదుర్కోబోతోంది అన్నది ఇప్పుడు చర్చ.24 మందితో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ప్రముఖ రంగాలకు చెందిన ప్రముఖులకు బోర్డులో స్థానం కల్పించింది. ఏపీ నుంచి చైర్మన్ తో పాటు 12 మంది, మరో 12 మందిని ఇతర రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన ఏపీ సర్కార్ బోర్డు సభ్యులుగా మహిళలకు కూడా పెద్ద పీట వేసింది. కూటమిలోని పక్షాలు, అంకితభావంతో పనిచేసిన నేతలకు ప్రియారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు సొంత జిల్లాకు చెందిన బిఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ గా నియమించారు.టీటీడీ బోర్డులో జిల్లాకు మరింత ప్రాధాన్యం ఉంటుందని భావించిన కూటమి పార్టీల శ్రేణులు మిశ్రమ స్పందన కనిపిస్తుండగా ఆశావాహులకు మాత్రం టీటీడీ బోర్డు లో స్థానం దక్కకుండా పోయింది. చైర్మన్ తోపాటు చిత్తూరు తిరుపతికి చెందిన వారికి ముగ్గురికి స్థానం దక్కింది. అన్యూహంగా కుప్పం క్లస్టర్ ఇంచార్జ్ శాంతారామ్, మాజీ ఎంపీ పనబాక లక్ష్మికి బోర్డులో స్థానం కల్పించారు. గత ఐదేళ్లలో టీటీడీ తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, చేసిన ఖర్చులు పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్త పాలకమండలి తీసుకునే నిర్ణయాలు మరింత కీలకం కానున్నాయి.గత ప్రభుత్వం తిరుమలలో చాలా అరాచకాలకు పాల్పడిందంటూ ఇప్పటికే ఆరోపణలు చేసిన కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తన ముందున్న లక్ష్యం ఏంటో స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా తిరుమలకే వెళ్లలేకపోయానన్న టీటీడీ బోర్డు కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యం అని తెలిపారు. భక్తులకు సంతృప్తికరమైన స్వామివారి దర్శనం కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యం కాబోతోంది.కొత్త పాలక మండలికి సాధారణ భక్తులే ప్రియారిటీగా మారబోతోంది. గత ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పదంగా మారిన శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారంపై కొత్త పాలక మండలి దృష్టి సారించబోతుంది. శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేయాలన్న ఆలోచన లో కొత్త పాలక మండలి భక్తులకు గంటలోపే దర్శనం జరిగేలా ఎలాంటి విధానం అమలు చేయాలో దానిపై దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది. టైం స్లాట్ పద్ధతిని తీసుకురావడంతో పాటు త్వరితగతిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తోంది. అలాగే, వీఐపీ దర్శనాలు, వాళ్ళు ఇచ్చే సిఫారసు లెటర్ల తోపాటు ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన కల్తీ నెయ్యి వ్యవహారం కొత్త పాలకమండలికి సవాళ్లుగా మారబోతున్నాయి.మరోవైపు గత ప్రభుత్వంలోని బోర్డు తీసుకున్న నిర్ణయాలు, అందులో దాగి ఉన్న అక్రమాలను బయట పెట్టడంతో పాటు తిరిగి అలాంటి నిర్ణయాలకు తావు లేకుండా చేయడమే కొత్త పాలకమండలి ముందున్న లక్ష్యంగా ఉంది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పాలకమండలిలోని సభ్యులే కొందరు కొత్త పాలకమండలి లోనూ ఉండడంతో అప్పుడు తీసుకున్న నిర్ణయాలు తప్పని ఇప్పుడు తేల్చే బాధ్యత ఎవరిదన్నది కూడా మరో చర్చగా మారే అవకాశం ఉంది. మరోవైపు టీటీడీ బడ్జెట్‌లో దాదాపు మొత్తం సొమ్ము ఇంజనీరింగ్ పనులకు కేటాయించడం, శ్రీవాణి ట్రస్ట్ నిధులను ఇష్టరాజ్యంగా ఖర్చు పెట్టడం ఎవరి ప్రయోజనాలకు మేలు జరిగిందన్న విషయాన్ని కూడా కొత్త పాలక మండలి తేల్చాల్సి ఉంది. చూడాలి మరీ కొత్త పాలక మండలి ఏమేరకు సంచలన నిర్ణయాలు తీసుకుంటుందో..!

## ఢిల్లీని ముంచేసిన పొగ మంచు




**న్యూఢిల్లీ :** దేశరాజధాని ఢిల్లీలో దీపావళి వేడుకల తరవాత గాలి కాలుష్యం మరింత పెరిగిపోయింది. సాధారణ సమయాల్లోనే ఇక్కడ కాలుష్యం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డుపై వాహనాలు కూడా కనిపించకుండా దట్టంగా కాలుష్యంతో నిండిపోతుంది. ఇక దీపావళి వచ్చిందంటే ఢిల్లీ కాలుష్యంతో నిండిపోవాల్సిందే. ప్రతి ఏడాది పండుగ ముందే ప్రభుత్వం దీనిపై హెచ్చరికలు కూడా జారీ చేస్తుంది. క్రాకర్స్ పేల్చడంపై నిషేదం విధిస్తుంది. ఈ ఏడాది కూడా ప్రభుత్వం రాజధాని నగరంలో క్రాకర్స్ పేల్చడంపై నిషేదం విధించింది. వచ్చే ఏడాది జనవరి 1 వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని ప్రకటించింది.కానీ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ప్రభుత్వ ఆదేశాలను ప్రజలు లెక్క చేయలేదు. ప్రాణాలకంటే తాత్కాలిక సంబురాలే ముఖ్యం అనుకున్నారో ఏమో కానీ ఇష్టానుసారంగా టపాకాయాలు పేల్చేశారు. ఫలితంగా వాటి వల్ల వచ్చిన దుమ్ము దూళికి గాలి నాణ్యత మరింత దిగజారడంతో రాజధానిలో పొగమంచు కమ్ముకుంది. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకు 361 ఏఖిఎ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) నమోదైంది. నిన్న 328 ఏక్యూఐ ఉండగా ఈరోజు ఉదయం వరకు అది గణనీయంగా పెరిగింది. దీంతో మళ్లీ నగరంలో రోడ్డుపై వాహనాలు కనిపించని పరిస్థితులు నెలకొన్నాయి.సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారంగా గత కొన్నేళ్లుగా దీపావళి తరవాత ఢిల్లీలో కాల్యుష్యం పెరిగిపోతుంది. ఈ డేటా ప్రకారంగా 2023లో దీపావళి రోజున 218 ఏక్యూఐగా నమోదైంది, 2022లో 312, 2021లో 382, 2020లో 414, 2019లో 337, 2018లో 281, 2017లో 431ఏక్యూఐగా నమోదైంది. మరోవైపు ఈ ఏడాది నగరంలోని చాలా ప్రాంతల్లో గాలి నాణ్యత 380 ఏక్యూఐ కంటే ఎక్కువగా నమోదైనట్టు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 400 దగ్గరకు చేరుకుంది. ఆర్కే పురంలో 398 ఏక్యూఐ నమోదైనట్టు సీపీసీబీ డేటా చెబుతోంది. అదే విధంగా ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో 395, అశోక్ విహార్‌లో387, బురారీ క్రాసింగ్ ప్రాంతంలో 395, చాందినీ చౌక్ 337, ద్వారక సెక్టార్ వద్ద 376గా ఎయిర్ క్వాలిటీ నమోదైంది.

## 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా కొత్త పదం 'బ్రాట్'

కాలిన్స్ డిక్షనరీ 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ 2024'గా కొత్త పదం 'బ్రాట్' ఎంపికైంది. యూకేకి చెందిన ప్రముఖ గాయని, పాటల రచయిత చార్లీ ఎక్స్‌సీఎక్స్ ఈ పదాన్ని నిర్వచించారు. 'బ్రాట్' అనే పదం సింగర్ చార్లీ విడుదల చేసిన ఆరవ ఆల్బమ్ పేరు అని, విశ్వాసం, స్వతంత్రత, సుఖాలు కోరుకునే వైఖరి... అనే అర్థాలను ఇస్తుందని కాలిన్స్ డిక్షనరీ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌తో పోటీ పడుతున్న కమలా హారిస్ మద్దతుదారులు ఈ పదాన్ని స్వీకరించి వినియోగిస్తున్నారని, దీంతో 'బ్రాట్' పదాన్ని కాలిన్స్ వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైందని శుక్రవారం పేర్కొంది. 2024లో ఎక్కువగా మాట్లాతున్న పదాలలో ఒకటిగా బ్రాట్ పదం మారిందని కాలిన్స్ డిక్షనరీ తెలిపింది. విజయవంతమైన ఆల్బమ్ కంటే 'బ్రాట్' అనేది ఒక సాంస్కృతిక దృగ్విషయంగా మారిందని, ఈ పదం ప్రపంచవ్యాప్తంగా వినిపించిందని తెలిపింది. కాగా యూకేకి చెందిన 32 ఏళ్ల పాప్ స్టార్ చార్లీ ఎక్స్‌సీఎక్స్ అసలు పేరు షార్లెట్ ఎమ్మా ఐచిసన్. ఒక సాధారణ ఆకతాయి అమ్మాయి కొంచెం తలతిక్కగా, పార్టీలను ఇష్టపడే వ్యక్తి అని ఆమె 'బ్రాట్' అనే పదం గురించి వివరించారు. తమని తాము తెలివి తక్కువ వాళ్లమని భావించే వ్యక్తులు అని కూడా భావించవచ్చని, అయితే ఆ తర్వాత వారి వైఖరి మారవచ్చని, అది కూడా పార్టీల ద్వారానే అని ఆమె వివరించారు. ఈ ఏడాది జులైలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారీస్‌ను 'బ్రాట్' అని పేర్కొంటూ షార్లెట్ ఎమ్మా ట్వీట్ చేసింది. అధ్యక్ష ఎన్నికల్లో కమలాను ప్రమోట్ చేయడంలో భాగంగా తన ఆల్బమ్‌లోని '365' పాటను ఉపయోగించి 'కమల ఈజ్ బ్రాట్' పేరిట ఒక టిక్ టాక్ వీడియో రిలీజ్ చేసింది. షార్లెట్ ఎమ్మా విడుదల చేసిన 'బ్రాట్' ఆల్బమ్ యూకేలో మొదటి స్థానంలో, అమెరికాలో మూడవ స్థానంలో నిలిచింది.

## చీనాబ్ బ్రిడ్జ్‌పై కన్నేసిన పాక్..
## చైనా కోరిక మేరకు సమాచార సేకరణ



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జ్‌ను జమ్మూకశ్మీర్‌లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్రంలోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై ఈ బ్రిడ్జ్‌ను నిర్మిస్తున్నారు. అయితే, ఈ ఎత్తైన వంతెనపై పొరుగు దేశం పాకిస్థాన్ కన్నుపడినట్లు తెలుస్తోంది. బ్రిడ్జ్‌కు సంబంధించిన సమాచారాన్ని పాక్ సేకరిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం వచ్చినట్లు జాతీయ మీడియా పేర్కొంది. చైనా కోరిక మేరకు పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వర్గాలు వంతెనకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఆ వివరాలు ఎందుకు తెలుసుకుంటున్నారనే విషయంపై మాత్రం స్పష్టత లేదు. కాగా, చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంతెన జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్ %-% కౌరీ మధ్య ఉంది. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. ఇక పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ రైల్వే వంతెన నిర్మాణం దాదాపు పూర్తైంది. దీని నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి 20 ఏళ్లు పట్టింది. ఈ చారిత్రక వంతెనపై ఈ ఏడాది జూన్ 20న తొలి రైలు ట్రయల్ రన్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు. తద్వారా కశ్మీర్‌లోని రియాసి నుండి బారాముల్లా వరకు రైలు సేవల ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. త్వరలో ఈ వంతెన రైలు సేవలకు అందుబాటులోకి రానుంది.

## అక్టోబరులో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు




అక్టోబరు-2024 జీఎస్టీ వసూళు రూ.1.87 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే 8.9 శాతం, సెప్టెంబర్ నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదైంది. గత ఏడాది అక్టోబరు నెలలో రూ.1.72 లక్షల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. రూ.1,87,346 కోట్ల జీఎస్టీ వసూళ్లలో రూ.33,821 కోట్లు సీజీఎస్టీ కాగా, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలయ్యాయి. సెస్‌ల రూపంలో మరో రూ.12,550 కోట్లు వచ్చాయి. జీఎస్టీ వసూళ్లలో పెరుగుదల మెరుగైన ఆర్థిక కార్యకలాపాలు, పన్ను వసూలు సామర్థ్యాన్ని సూచిస్తుంది. దేశీయ లావాదేవీలు 10.6 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దిగుమతులపై విధించిన పన్నులు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లుగా నమోదయ్యాయి. 2024 క్యాలెండర్ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం జీఎస్టీ వసూళ్లు రూ.12.74 లక్షల కోట్లు. 2023లో ఇదే కాలంలో నమోదైన రూ.11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఈ ఏడాది 9.4 శాతం వృద్ధి నమోదైంది.

# సంక్రాంతికి టపాసులు పేలుద్దాం

'ఎఫ్ 2', 'ఎఫ్ 3' చిత్రాల సక్సెస్ తర్వాత విక్టరీ వెంకటేశ్ - దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే పేరు ఖరారు చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసి, 2025లో సంక్రాంతి పండుగకు సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అని తెలిపారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిల్ రావిపూడి వెంకటేశ్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2 చిత్రం 2019 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చింది. తదుపరి సరిలేరు నీకెవ్వరూ' చిత్రాన్ని 2020 సంక్రాంతికి విడుదల చేశారు. మూడేళ్ల తర్వాత మళ్లీ ఆయన చిత్రం సంక్రాంతికి రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేశారు. "ప్రేక్షకుల ఆశీస్సులు, సపోర్ట్‌తో మరోసారి సంక్రాంతి రాబోతున్నాం. ఈసారి సంక్రాంతికి మరింత థ్రిల్, ఫన్‌ను అందించబోతున్నాం. ఈ సారి నవ్వుల టపాసులు సంక్రాంతికి పేలుద్దాం" అని పేర్కొన్నారు.



# ఇది ఊహకందని కథ సింహంతో రాజమౌళి

ఏ సినిమాకైనా కథే బలం. అందుకే మూవీ రిలీజ్ అయ్యే వరకు స్టోరీ ఏంటో రివీల్ కాకుండా జాగ్రత్త పడుతుంటారు మేకర్స్. కొందరు దర్శకులైతే స్టోరీ లైన్ ఏంటో రివీల్ చేసేందుకు కూడా ఇష్టపడరు. అయితే దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాత్రం దీనికి పూర్తి విభిన్నమనే చెప్పాలి. సినిమా సెట్స్ మీదకు వెళ్లకముందే కథ చెప్పేస్తాడు జక్కన్న. హీరోతో కలసి ప్రెస్ మీట్ పెట్టి మరీ తాము ఏం తీయబోతున్నామో వివరిస్తాడు. సినిమా కథ ఎలా సాగుతుంది, చిత్రం నుంచి ఏమేం ఆశించొచ్చో ముందే చెప్పేసి అందుకు తగ్గట్లుగా ఆడియెన్స్‌ను ప్రిపేర్ చేస్తాడు. కథ ఏంటనేది చెప్పినా కళ్లుచెదిరే విజువల్స్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లు, సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే గ్రాఫిక్స్, అద్భుతమైన మేకింగ్‌తో థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుల్ని సీట్లకు కట్టిపడేస్తాడు రాజమౌళి. రాజమౌళిలా స్టోరీ ముందే చెప్పి ఆడియెన్స్‌ను బిగ్ స్క్రీన్స్‌కు రప్పించడం, ఒకవేళ వచ్చినా మూడు గంటల పాటు కళ్లు తిప్పుకోకుండా ఎంటర్‌టైన్ చేయడం అంత ఈజీ కాదు. అందుకే ఇతర దర్శకుల కంటే జక్కన్న ఎంతో స్పెషల్ అనే ముద్ర వేయించుకున్నాడు. వరుస పాన్ ఇండియా హిట్స్‌తో దూసుకెళ్తున్న దర్శకధీరుడు ఇప్పుడు సూపర్‌స్టార్ మహేష్ బాబుతో తెరకెక్కించనున్న 29 చిత్రం పనుల్లో బిజీగా ఉన్నాడు. నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చాడు. ఒక్క ఫొటోతో మూవీ కథ ఏంటో చెప్పేశాడు.



# ఆసుపత్రిలో చేరిన కమల్‌హాసన్ సోదరుడు

బాలీవుడ్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తన భర్త నిక్ జొనాస్‌తో కలిసి ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌తో వేడుకలను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హాలీవుడ్ స్టార్స్, ఫ్రెండ్స్‌కు ప్రత్యేకంగా పార్టీ ఇచ్చారు. లండన్‌లోని జింఖానా రెస్టారెంట్‌లో వీరు తమ ఫ్రెండ్స్‌కు ఈ పార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పీసీ సంప్రదాయ చీర కట్టులో మెరిశారు. సబ్యసాచి డిజైన్ చేసిన రెడ్ శారీలో ఎంతో అందంగా కనిపించారు. నిక్ సైతం సంప్రదాయ కుర్తా ధరించి ఆకట్టుకున్నారు. పార్టీ సందర్భంగా తమ ఫ్రెండ్స్‌కు వీరు ఇండియన్ స్వీట్స్‌ను గిఫ్ట్‌గా అందించినట్లు తెలుస్తోంది. పీసీ దివాళీ పార్టీకి సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.



# లండన్‌లో ప్రియాంక దీపావళి వేడుకలు

బాలీవుడ్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తన భర్త నిక్ జొనాస్‌తో కలిసి ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌తో వేడుకలను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హాలీవుడ్ స్టార్స్, ఫ్రెండ్స్‌కు ప్రత్యేకంగా పార్టీ ఇచ్చారు. లోని జింఖానా రెస్టారెంట్‌లో వీరు తమ ఫ్రెండ్స్‌కు ఈ పార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పీసీ సంప్రదాయ చీర కట్టులో మెరిశారు. సబ్యసాచి డిజైన్ చేసిన రెడ్ శారీలో ఎంతో అందంగా కనిపించారు. నిక్ సైతం సంప్రదాయ కుర్తా ధరించి ఆకట్టుకున్నారు. పార్టీ సందర్భంగా తమ ఫ్రెండ్స్‌కు వీరు ఇండియన్ స్వీట్స్‌ను గిఫ్ట్‌గా అందించినట్లు తెలుస్తోంది. పీసీ దివాళీ పార్టీకి సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.





# విజయ్ దళపతికి రజినీ అభినందనలు

తమిళ నటుడు స్టార్ విజయ్ దళపతి రాజకీయ పార్టీని స్థాపించారు. ఇటీవల తమిళగ వెట్రి కళగం పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. తన పార్టీ రాజకీయాల్లో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. రాజకీయ ప్రయాణంలో, టీవీకే నిర్మాణాత్మక విమర్శలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని ప్రకటించారు. విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై సూపర్ స్టార్ రజనీకాంత్ స్పందించారు. విజయ్ రాజకీయ రంగ ప్రవేశం విజయవంతమైందని ప్రశ్నించారు. టీవీకే తొలి బహిరంగ సభను చాలాచక్కగా నిర్వహించారంటూ అభినందించారు. విజయ్ తన పార్టీ సభను ఎంతో విజయవంతంగా నిర్వహించారనన్న ఆయన.. అందుకు అభినందిస్తున్నానని చెప్పారు. అక్టోబర్ 27న విల్లుపురం జిల్లా విక్రవండిలో టీవీకే భారీ సభ నిర్వహించింది. విజయ్ అభిమానులు, మద్దతుదారులు భారీగా తరలివచ్చారు. ప్రసంగం వాడీవేడిగా సాగింది. బీజేపీ, డీఎంకే పార్టీలను తమ ప్రత్యర్థులుగా ప్రకటించారు. అలాగే, పలు పార్టీలకు స్నేహహస్తాన్ని అందించారు. 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 234 స్థానాల్లోనూ పోటీ చేయనున్నట్లు విజయ్ ప్రకటించారు.



# దర్శకుడిని పెళ్లాడబోతున్న హీరోయిన్

కోలీవుడ్‌కు చెందిన హీరోయిన్ రవీనా తన ప్రియుడుని పరిచయం చేసింది. ఆయనతో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. పైగా త్వరలోనే ప్రియుడిని పెళ్ళాడనున్నట్టు సూచన ప్రాయంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో ఈ వార్త బాగా వైరల్ అవుతోంది. కోలీవుడ్‌లో డబ్బింగ్ కళాకారిణిగా కెరీర్ ప్రారంభించిన రవీనా.. ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి నటించిన 'లవ్‌టుడే' చిత్రంలో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. రవీనా తల్లి శ్రీజ కూడా సౌత్ ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్టుగా కొనసాగుతున్నారు. ఉదయనిధి స్టాలిన్ హీరోగా వచ్చిన మా మన్నన్ సినిమాలో ఫహద్ ఫాజిల్‌కు భార్యగా నటించి మంచి గుర్తింపును దక్కించుకుంది. అయితే, 'వాలాట్టి' అనే మలయాళ చిత్రానికి దర్శకత్వం వహించిన దేవన్ జయకుమార్ ను రవీనా ప్రేమించింది. ఈ చిత్రానికి డబ్బింగ్ చెప్పే సమయంలో వీరిద్దరు ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని తాజాగా తన ఇన్‌స్టా ఖాతాలో ఫోటో షేర్ చేసి బహిర్గతం చేశారు. వీరిద్దరికి సినీ ప్రముఖులు ముందస్తు శుభాకాంక్షలు చెబుతున్నారు.





Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613